


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,24 జులై 2025 | 8 పేజీలు


## కాకినాడ కార్పొరేషన్‌లో..

## థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీ అక్రమాలు

# కాన్‌ఫైర్ బరితెగింపు

- అభివృద్ధి పనుల పర్యవేక్షణలో పర్సంటేజీలు
- 40 శాతం లెస్సులు వేసిన కాంట్రాక్టర్‌కి క్వాలిటీ సర్టిఫికెట్లు 0.25 శాతం మెదలు 3 శాతం వరకు పిసిలతో సర్టిఫికెట్లు
- 9000150987 సెల్ నెంబర్లతో రాజు అక్రమాలు
- మళ్ళీ కాన్‌ఫైర్ ఏజెన్సీకే థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ పరిశీలన పనులు కట్టబెట్టడానికి ఆఫ్‌లైన్ టెండర్లు
- ఇంజనీరింగ్ అధికారులకు కాసులు కుమ్మరించి మాయ
- కాకినాడ కార్పొరేషన్‌లో యేటా రూ.100 కోట్ల వివిధ ఇంజనీరింగ్ పనులు నాణ్యత లేకపోయినా క్వాలిటీ సర్టిఫికెట్లు
- అంతా వర్క్ ఇన్‌స్పెక్టర్ కనుసన్నల్లోనే క్వాలిటీ సర్టిఫికెట్లు
- కమిషనర్ భావన ఐఎఎస్ సమగ్ర విచారణ జరిపించి ఆన్లైన్ టెండర్ల ద్వారా ఏజెన్సీని ఎంపిక చేయాలని ప్రజల విన్నపం

కాకినాడమున్సిపల్ కార్పొరేషన్‌లో థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ అంటే స్వతంత్ర సంస్థ... మున్సిపల్ ఇంజనీరింగ్ పనుల నాణ్యతను, పనితీరును పర్యవేక్షించి నిబంధనల ప్రకారం నాణ్యత పరంగా పూర్తిచేసిన పనులకు థర్డ్ పార్టీ కంట్రోల్ సర్టిఫికెట్ జారీ చేస్తేనే కాంట్రాక్టర్ కి బిల్లు పేమెంట్ జరుగుతుంది. ఈ పర్యవేక్షణలో నిర్మాణ పనుల నాణ్యతను తనిఖీ చేయడం, కాంట్రాక్టర్ల పని తీరును అంచనా వేయడం, నిబంధనల ప్రకారం పనులు జరుగుతున్నాయో లేదో నిర్ధారించడం, పనుల్లో నాణ్యత లేకపోతే బిల్లులోకోత విధించడం... క్వాలిటీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా.. కాంట్రాక్టర్ల అక్రమాలు ఎండగట్టడం, అవినీతిని నిరోధించడం...థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీ విధి. ఇందుకుగానూ 0.92 పైసలు కాకినాడ కార్పొరేషన్ నుంచి ఖర్చుల క్రింద ఇవ్వడానికి 2022వ సంవత్సరంలో కాన్‌ఫైర్ అనే ఏజెన్సీని నియమించారు.అప్పటినుంచి ఇప్పటి వరకూ యేటా 100లకోట్ల పనులకు క్వాలిటీ పరిశీలన చేస్తూ... క్వాలిటీ సర్టిఫికెట్లు 0.25 శాతం నుంచి 3 శాతం వరకు పనుల విలువలను బట్టి అందిన కాడికి లంచంగా కాంట్రాక్టర్ల నుంచి ముక్కుపిండి మరి తీసుకుని కాన్ ఫైర్ ఏజెన్సీ అమ్ముడు పోయింది. రాజుఅనే ఏజెన్సీ ఉద్యోగి అతని ఫోను నెంబరు 9000150987కి ఫోన్ చేస్తే అతను వచ్చి కాంట్రాక్టర్ దగ్గర ఉన్న పాత ఫొటోలు తీసుకుని, కనీసం ఏ పనిని పరిశీలించకుం డానే.. ఏ రికార్డు లేకపోయినా పనిని అంచనా బట్టి క్వాలిటీ సర్టిఫికెట్‌కి రేటు నిర్ణయించి కాంట్రాక్టర్ దగ్గర నుంచి డబ్బులు తీసుకుని క్వాలిటీ అంతా బాగున్నట్లు ఒక్కరోజులోనే సర్టిఫికెట్లు అమ్మేస్తున్నారు. దీనికి మధ్యవర్తిగా ఇంజనీరింగ్‌శాఖ వర్క్ ఇనస్పెక్టర్లు వ్యవహరిస్తు న్నారు. పాస్ ఆర్డర్ క్వాలిటీ ఏజెన్సీ రాజుకి ఇస్తే దానిని బట్టి లంచం ఎంత అనేది చెబుతాడు... ఆ లంచాన్ని డబ్బుల రపంలోగాని ,అతనికి ఫోన్ పే ద్వారా గాని ఇవ్వవచ్చు. ఇలా ఏటా వంద కోట్ల పనికి రూ.3 కోట్లు



కాన్‌ఫైర్ ఏజెన్సీ అంచనాలకు మించి మూడు శాతం పర్సెంటేజీలతో బరితెగింపు

లంచాలుగా ఏజెన్సీ తీసుకుంటూ...ఇంజనీరింగ్ అభివృద్ధి పనుల్లో నాణ్యత గాలికి వదిలేస్తూ... బిల్లులు మంజూరు కావడానికి దొంగ సర్టిఫికెట్లు అందిస్తున్నారు. ఇప్పుడు మళ్ళీ ఆ కాన్‌ఫైర్ ఏజెన్సీ మరో మూడు సంవత్సరాలు తన అక్రమాల పరంపర కొనసాగించడానికి ఎన్నో ఎత్తులు వేస్తోంది. ఆఫ్‌లైన్ టెండర్లు పిలవడానికి కాసుల వర్షం కురిపించింది. కాకినాడ కమిషనర్ భావన ఐఎఎస్ సమగ్ర విచారణ ప్రజల కోరిక మేరకు జరిపించా లని..కాకినాడ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఎంతో ముఖ్యమైన నిఘా ఏజెన్సీ ఎంపిక విషయంలో ఆన్‌లైన్‌లో టెండర్లు జరిపించాల్సిన అవసరంపై ఉభయ గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

- మిగతా 2 లో..

ఉభయ గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

# విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడటమే

## కూటమి ప్రభుత్వ ఉద్దేశం

- కరెంట్ కట్‌లు, లో ఓల్టేజ్ సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఐదేళ్ల వైసీపీ హయాంలో విద్యుత్ శాఖ నిర్వీర్యం
- అవసరమైన ప్రాంతాల్లో కొత్త సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, లైన్లు
- తూర్పు గోదావరి విద్యుత్ అధికారుల సమీక్షలో మంత్రి గొట్టిపాటి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు విద్యుత్ సరఫరాల్లోఇబ్బందులు లేకుండా చూడటమే ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో బుధవారం విద్యుత్‌శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు అంశాలపై చర్చించి, అధికా రులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో జరుగుతున్న పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పనులు, ఆర్డీఎస్ఎస్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో సూర్యఘర్, కుసుమ్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, పనులను వేగవంతం చేయాలని ఆయన సూచించారు.

- తరువాయి 2లో..

# కాకినాడ తీర ప్రాంత రక్షణకు,

## కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి

### లోక్సభలో ప్రస్తావించిన ఎంపీ ఉదయ శ్రీనివాస్



**ఉభయగోదావరి జిల్లాల బ్యూరో:** సముద్ర అలల కారణంగా కోతకు గురవుతున్న కాకినాడ తీర ప్రాంతాన్ని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ బుధవారం లోక్ సభ లో రూల్ 377 కింద ఈ అంశాన్ని లేవనెత్తారు. జాతీయ తీర పరిశోధనా కేంద్రం నివేదిక ప్రకారం కాకినాడ తీర ప్రాంతంలో 52.8% భూభాగం కోతకు గురవుతుందన్నారు, ఇది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధిమని,దీనివల్ల తీరప్రాంత గ్రామాలైన ఉప్పాడ, నేమాం, కొమరగిరి, అమీనాబాద్, సుబ్బంపేట వంటి గ్రామాల్లో ఇప్పటి వరకు 650 ఎకరాల భూమి, 1000 పైగా ఇళ్ళు సముద్రంలో కలిసిపోయినట్టు నివేదికలు చెబుతున్నాయన్నారు. ఈ సమస్య వల్ల మత్స్యకారులు, రైతులతో పాటు జాతీయ ఖ్యాతిగాంచిన ఉప్పాడ జమదాని చీరలు తయారు చేసే చేనేత కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.కోత రక్షణకు ఇప్పటి వరకు ఉపయోగించిన సీ వాల్స్, జియో బ్యాగ్స్ లు సత్ఫలితాలు ఇవ్వలేదని. శాశ్వత పరిష్కారం కోసం కాకినాడ కోస్టల్ ఎరోషన్ మిటిగేషన్ ప్రాజెక్ట్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ, జాతీయ తీర పరిశోధనా

- తరువాయి 2లో..

## కాకినాడ కార్పొరేషన్‌లో... థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీ అక్రమాలు

# కాన్‌ఫైర్ బరితెగింపు



ఆఫ్‌లైన్ బాక్స్ టెండర్లతో థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీ ఎంపిక మాయ

మొదటిపేజి తరువాయి

కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఆఫ్‌లైన్ టెండర్ల ప్రక్రియలో అవినీతి అనేది ఒక తీవ్రమైన సమస్య. ఇది సాధారణంగా టెండర్ల జారీ, వేలం ప్రక్రియలలో అక్రమాలకు పాల్పడటం ద్వారా జరుగుతుంది. ఈ అవినీతి కారణంగా మున్సిపల్ ఖజానాకు నష్టం వాటిల్లే పరిస్థితి వుంది. అలాగే నాణ్యత లేని పనులు జరిగే అవకాశం వుంది.

ఈ ఆఫ్‌లైన్ టెండర్ల ప్రకటన, షరతులు, సమయం వంటివాటిలో అధికారులు తమకు అనుకూలంగా మార్పులు చేయడం, కొన్ని ఏజెన్సీలకు మాత్రమే అనుకూలంగా వ్యవహరించడం వంటివి జరుగుతుంటాయి. వేలం ద్వారా ప్రక్రియలో అవకతవకలు జరిపి అవినీతి కాన్‌ఫైర్ ఏజెన్సీకి మళ్ళీ టెండర్లు కట్టబెట్టడానికి... ఆ ఏజెన్సీకే టెండర్ దక్కేలా చేయడం వంటివి జరుగుతాయి.

ఆఫ్ లైన్ టెండర్ల ద్వారా రాబోయే కొన్ని సంవత్సరాలకు కాన్‌ఫైర్ ఏజెన్సీ ఇంజనీరింగ్ పనులు పర్యవేక్షించడానికి, నిర్ధారించడానికి స్వతంత్ర సంస్థగా ఎంపిక జరిగితే అంతకన్నా అవినీతి వ్యవహారం మరొకటి ఉండదు. ల్యాబ్ లేకుండా అరకొర సిబ్బందితో అసలు పనులు పరిశీలించకుండా ఆఖరి నిమిషంలో పాస్ ఆర్డర్‌తో పనులు క్వాలిటీ పూర్తి చేసి 3 శాతం లంచంగా పర్సంటేజీ తీసుకుని తప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్లు ఇచ్చేస్తారు.

**కాలువల్లో పూడికతీత పనులకు 40 శాతం లెస్ టెండర్ ...**

ఈ సంవత్సరంలో కాకినాడ నగరంలో ఉన్న కాలువల్లో పూడికతీత పనులకు రూ కోటి 20 లక్షల పనులకు టెండర్ పిలువగా 40 శాతం లెస్‌తో ఓ కాంట్రాక్టర్ పనులు దక్కించుకున్నారు. ఈ పనిని తూతూ మంత్రంగా పూర్తి చేసి, బిల్లు పొందడానికిగాను అన్ని స్థాయిలలో అధికారులకు, ప్రజా ప్రతినిధులను సంతృప్తి చేసినట్లు తెలుస్తోంది. కేవలం రూ.20 లక్షల పనిని మాత్రమే చేసినట్లుగా సంబంధిత ఇంజనీరింగ్ శాఖలోనే పెద్ద చెర్చ నడుస్తోంది. గత సంవత్సరం పూడికతీత ఫొటోలు చూపించి పనులు పూర్తి అయినట్లు బిల్లులు పెట్టినట్టుగా తెలుస్తోంది. పనిని కనీస పరిశీలన చేయకుండా క్వాలిటీ సర్టిఫికెట్ జారీకి ఈ ఏజెన్సీ 5 శాతం పర్సంటేజీ గా ఇవ్వాలని డిమాండ్ చేయగా కాంట్రాక్టర్ తిరస్కరించడంతో వ్యవహారం మొదటికి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఇటువంటి అవినీతి ఏజెన్సీల వల్లే సదరు కాంట్రాక్టర్ 40 శాతం లెస్‌కి ధ్కైర్యంగా వేసి... పని చేయడానికి ముందుకు వచ్చాడు. అదే నిజాయితీ గల ఏజెన్సీ పెద్ద ఏజెన్సీ ఈ థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీగా ఉంటే సదరు కాలువ పూడికతీత కాంట్రాక్టర్‌కి ఒక్క బిల్లు కూడా మంజూరు కాదు.

**కాన్‌ఫైర్ ఏజెన్సీ అక్రమాలపై విచారణ చేయాలి...**

మూడు సంవత్సరాల నుంచి బరితెగించి అవినీతికి పాల్పడుతూ 0.25 శాతం నుంచి 3 శాతం వరకు పర్సంటేజీతో కాంట్రాక్టర్ల అవినీతిని కప్పేస్తూ క్వాలిటీ సర్టిఫికెట్లు అందిస్తున్న ఈ ఏజెన్సీపై పూర్తిస్థాయిలో విచారణ చేసి బాగా లెస్‌కి వేసిన కాంట్రాక్టర్ల పనులు మళ్ళీ పరిశీలన చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ఆన్‌లైన్‌లోనే పిలవాలని ప్రజల కోరిక...**

స్వతంత్ర ప్రతిపత్తి గలిగి అర్హతలు గల థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీలు ఎంపిక ఆన్‌లైన్ టెండర్ల ద్వారానే జరపాలని ప్రజలు మొర పెట్టుకుంటున్నారు. ఇంజనీరింగ్ అభివృద్ధి పనులు నాణ్యతతో జరగాలంటే...కాంట్రాక్టర్లలో మార్పు వచ్చి నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి అంటే నిజాయితీ గల థర్డ్ పార్టీ ఏజెన్సీ ఉండాలి. అప్పుడే ప్రజలకు నాణ్యమైన అభివృద్ధి పనులు జరిగి ఆ పనులు పది కాలాలపాటు నిలబడతాయి. ఆ దిశగా కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ భావన ఐఎస్ దృష్టి పెట్టి... ప్రస్తుతం కమిషనర్ ఢిల్లీలో ట్రైనింగ్‌లో ఉండగా పిలిచిన ఆన్‌లైన్ టెండర్లు రద్దు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**విధి విధానాలు పరిశీలిస్తున్నాం...**
**సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకట్రావు**

ఇంజనీరింగ్ పనుల్లో నాణ్యతను పరిశీలించే ప్రధానమైన ఏజెన్సీ థర్డ్ పార్టీ కంట్రోల్ ఎంపిక విషయంలో మరోసారి విధివిధానాలు పరిశీలిస్తున్నాం. అవసరమైతే బాక్స్ టెండర్లు రద్దుచేసి ఆన్లైన్లో టెండర్లతో థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీని ఎంపిక చేసే విషయంపై రెండు రోజుల్లో తుది నిర్ణయం ప్రకటిస్తామని సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకట్రావు సూర్య బ్యూరోకి తెలిపారు.

## గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి : ఎమ్మెల్యే డా.కామినేని




**కైకలూరు,మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ కైకలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు గ్రామ పంచాయితీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు మరియు అధికారులు కలిసికట్టుగా పనిచెయ్యాలని అన్నారు. అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది అని అలాగే మన గ్రామాలను మనం అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోడి రామకృష్ణ 76వ జయంతి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ప్రముఖ సినీ దర్శకుడు స్వర్గీయ కోడి రామకృష్ణ 76వ జయంతి కార్యక్రమాన్ని పాలకొల్లు కళాపరిషత్ ఆధ్వర్యంలో స్థానిక మారుతి సినిమా హాలు నందు ఘనంగా నిర్వహించారు. కోడి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు కెవి కృష్ణ వర్మ మాట్లాడుతూ తెలుగు సినిమా రంగాలలో తనకంటూ ప్రత్యేక స్థానానికి ఏర్పరచుకొని పాలకొల్లు కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు శత చిత్రాల దర్శకుడిగా గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన ఘనుడు కోడి రామకృష్ణ అని కొనియాడారు .అతి సామాన్యమైన కుటుంబంలో జన్మించిన కోడి రామకృష్ణ అనన్య సామాన్యమైన నైపుణ్యంతో సినీ రంగంలో రాణించి అజరామమైన చిత్రాలను తీసి సినిమా రంగ చరిత్రలో గొప్ప వ్యక్తిగా నిలిచిపోయారని అన్నారు. చిన్నతనం నుండి నాటకాలపై మక్కువతో అనేక నాటకాలు రచించి దర్శకత్వం వహించి చిత్ర సీమకు వెళ్లారని అన్నారు, ఈ కార్యక్రమంలో మేడికొండ శ్రీనివాసరావు (చౌదరి) వంగా నరసింహారావు ,జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, మానాపురం సత్యనారాయణ కొయ్యానసూర్యనారాయణ, నీలం శెట్టి సత్యప్రసాద్, మారుతి థియేటర్ థియేటర్ మేనేజర్ దేవళ్ళ బుజ్జి ,బొక్కా రామాకాంత్, సరిదే శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ఉద్దేశం

మొదటిపేజి తరువాయి

దరఖాస్తు చేసుకున్న అన్నదాత లందరికీ వ్యవసాయ కనెక్షన్లను మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సమీక్ష సమావేశం అనంతరం మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అవసర మైన ప్రాంతాల్లో కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణంతో పాటు అదనపు ట్రాన్స్ ఫార్మర్లు, అవసరమైన లైన్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రాజమండ్రి వేదికగా రాబోయే గోదావరి పుష్కరాలకు విద్యుత్ అధికారులు ఇప్పటి నుంచి సిద్ధంగా ఉండాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

-విద్యుత్ శాఖపై అపోహలు సృష్టిస్తున్నారు

ఐదేళ్ల గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ శాఖను నిర్వీర్యం చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. విద్యుత్ శాఖపై కొందరు అపోహలు సృష్టించి గందరగోళం చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 75,000 వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చామన్న మంత్రి తెలిపారు. రైతులపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. విద్యుత్ ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అవసరమైతే అదనపు సిబ్బందిని కూడా నియమిస్తామని స్పష్టం చేశారు. పారిశ్రామిక, వ్యాపార ప్రాంతాల్లో వచ్చిన ఫిర్యాదులు, సమస్యలపై వెంటనే తనిఖీలు చేసి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. అదే విధంగా శాఖాపరమైన, నిర్వహణా పరమైన ఇబ్బదులు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ సిబ్బందికి మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణతో పాటు విద్యుత సంస్థ ఎస్ ఈ కే తిలక్ కుమార్, ఇతర విద్యుత్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## కాకినాడ తీర ప్రాంత రక్షణకు, కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి

మొదటిపేజి తరువాయి

కేంద్రం (%చీజజ=%) సహకారంతో రూపొందించిందని, రూ. 323 కోట్లు వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్ట్ లో టెట్రాపాడ్, సీ వాల్స్, గ్రోయిన్స్, బీచ్ నరిష్మెంట్ తో కోతకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. హెూం మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్ట్ ను త్వరితగతిన ఆమోదించి, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ద్వారా తక్షణం అమలు చేయాలని, తద్వారా కాకినాడ తీరప్రాంత ప్రజల ప్రాణాలు, ఆస్తులు, సంపదను కాపాడవచ్చునని తెలిపారు.

## ముందుకు సాగని రహదారి విస్తరణ పనులు

ఇబ్బందుల్లో ప్రజలు-వాహనదారులు



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** గత వేసవిలో ప్రారంభమైన విస్తరణ పనులు కొలిక్కి రావడంలేదు. మండువేసవిలో నత్త నడకలా సాగిన పనులు, వర్షాకాలంలో రహదారి విస్తరణ పనులు ముం దుకు సాగడంలేదు. ముదినేపల్లి జాతీయ రహదారి విస్తరణ పను ల్లో భాగంగా అంబేద్కర్ నగర్ పాయింట్ నుండి చూస్తే రహదా రికి ఇరువైపులా జెసిబిలతో తవ్వకాలు చేస్తుండగా వర్షాలకు చెరువుల్లా మారాయి. ఆ వర్షం నీటిని తొలగించడం మరల వర్షం రావడంతో ప్రమాద భరితంగా మారింది. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిసరాల్లో డ్రైనేజీ నిర్మాణం పనులు వర్షాల కారణంగా బురదమయం కావడం రోడ్డు మార్జిన్లు బురదకయ్యగా మారింది. ఆదమరిస్తే వాహనాలు పల్టీలు కొడతాయి. కిలోమీటర్ పరిధిలో రహదారి పనులు సాగక సగంసగం పనులతో స్థానికంగా వాహ నాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఓ ప్రక్క బురద , మరో ప్రక్క డ్రైనేజీ దుర్వాసన తవ్విన మార్జిన్లలో వర్షపునీరు ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ఈ పనులు ఒక ప్రణాళిక బద్ధంగా వేగవంతంగా చేయకపోవడంమే పనులు ఈ విధంగా ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పనులు పరిశీలించి చర్యలు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# మహిమాన్వితులు శ్రీ సత్యాధీశ తీర్ధులు



(ఈ నెల 24 న ఆరాధన సందర్భంగా ప్రత్యేక వ్యాసం)

శ్లో॥ సత్యాభినవ యోగీంద్ర కరాంబుజసముద్భవమ్ ।
సత్యాధీశగురుం వందే హరిసేవా పరాయణమ్ ॥

శ్రీ సత్యాధీశ తీర్ధులు చాలా మహిమాన్వితులు. గురుభక్తికి వీరి జీవితమే నిదర్శనం. ఆశ్రమం స్వీకరించన రోజునుండి మధ్వమత ప్రచారంతో పాటు పరమతవాదనలకు ఖండించడంలోనూ వీరు చూపినశ్రర్ధ యతీస్వరులతో పాటు పండితులు ప్రసంశించిన సందర్భాలు అనేకంఉన్నాయి అనడంలో సందేహం లేదు. మన గురుదేవులైన శ్రీశ్రీశ్రీ సత్యాత్మతీర్ధులు తమ ప్రసంగాలలో శ్రీ సత్యాధీశుల వారి గురుభక్తి అపారమైనదని, వారి దీక్ష మరియు వారి గురువులైన శ్రీసత్యాభినవతీర్ధుల సేవలో తరించిన మహనుబావులని అనేక సార్లు కొనియాడారు. యాతగిరి వంశ మాతామహులైన శ్రీసత్యాధీశతీర్ధుల వారి సేవ సుమారు రెండు శతాబ్దాలుగా పైగా చేసుకున్నారు. యాతగిరి వారి విజ్ఞప్తి మేరకు ప్రస్తుత ఉత్తరాధిమఠాధీశులు శ్రీసత్యాత్మతీర్ధుల స్వీయపర్యవేక్షణలో పూజాది కార్యక్రమాలు జరుగుతోంది. బెంగళూరు ఉత్తరాధిమఠంలో శ్రీరఘూత్తమతీర్ధుల బృందావనానికి శ్రీకృష్ణమూర్తి ఆచార్ వారి కుమారులుఅర్చకులుగా సుమారు మూడుసంవత్సరాల పాటు చేసాము. కాకినాడ స్వర్గీయ సుసర్ల శ్రీనివాసరావు విజ్ఞప్తి చేసారు. ఈ ప్రాంతంలో మఠవిషయాలతో పాటు మడిఆచారాలను నిర్వహించడమేకాక ప్రతి నిత్యము ప్రవచనాలు చెప్పడం మరియు ఆధ్యాత్మిక విషయాలు వివరించాల్సిందిగా కోరగా స్వామిజీ ఆజ్ఞతో బెంగళూరు నుండి కాకినాడ నగరానికి రావడం జరిగింది. కాకినాడ లో శ్రీసుధాపాఠాన్ని కూడా కొంతమంది గృహస్తులకు పలు సంవత్సరాలు పాటు శ్రీయాతగిరి కృష్ణమూర్తి ఆచార్ చెప్పారు.

శ్రీసత్యాధీశతీర్ధులవారి పూర్వాశ్రమనామధేయంరెడ్డి జనార్ధనా చార్యులు. చిత్తూరు జిల్లా భోయపల్లె గ్రామములో 1650 ప్రాంతములో జన్మించారు. శ్రీ ఉత్తరాధిమఠ పరంపర లోని శ్రీసత్యాభినవ తీర్ధులు వారికి సంగాళి గ్రామమంలో ఆశ్రమము యిచ్చి సత్యాధీశులని నామకరణ చేసారు. గురువుల ఆజ్ఞానుసారం దేశసంచారము చేస్తూ పరవాదులను జయించడమేకాక అనేకరాజాస్ధానాలలో ఉన్న విద్వాంసులను కూడా జయించి రాజులచే సత్కరించబడ్డారు. ఆరోజులలో సుమారు 40వేల రూపాయిలు సంపాదించి గురువర్యులైన శ్రీసత్యాభినవ తీర్ధులకు గురుదక్షిణగా సమర్పించారు. శ్రీసత్యాభినవతీర్ధులు కాశీయాత్రకు వెళుతూ పీఠాధిపత్యమును మరియు సంస్ధానపూజను శ్రీసత్యాధీశతీర్ధుల అప్పగించారు. గయలో శ్రీసత్యాభినవతీర్ధులు విష్ణు పాదములను దర్శించుకుని పూజిస్తున్న సమయంలో మనస్సులో శ్రీసత్యాధీశులను తలచుకున్న వెంటనే శ్రీ సత్యాధీశులవారికి విష్ణుపాద మరియు సమస్త పాదదర్శనములు అయినవి. యీ విషయాన్ని గురువులు కాశీనుండి వచ్చినతరువాత వారికి స్వయంగా చెప్పారు. యి వృత్తాంతము తెలిసిన శిష్యులుశ్రీసత్యాధీశులను అపరోక్షజ్ఞాలుగా కీర్తించారు. గురువులు కాశీనుండి తిరిగి వచ్చిన తరువాత శ్రీసత్యాభినవతీర్ధులకు పీఠాధిపత్యము మరియుసంస్ధానపూజఅప్పగించితిరిగి దేశసంచారము నకై బయలుదేరి వెళ్ళారు. గురువుల పట్ట వున్న భక్తి మరియు వేటిపైన ఆశలేదన్న విషయం మనకు తెలుస్తోంది. శ్రీసత్యాధీశుల మేనల్లుడైన శ్రీయాతగిరి వెంకటాచార్యులు మరియు పదిమంది శిష్యులతో కలసి కాశీ,గయా యాత్రకై బయలుదేరి వెళ్ళారు. యాత్రసమయంలో పరవాదులను జయిస్తూ కలకత్తా పరిసర ప్రాంతాలందు గల గౌఢీయ మఠస్తులతో మహ పండితులను జయించి "శ్రీహరి సర్వోత్తముడను" సిద్ధాంతమును వారందరికి వివరించి వారిచే మధ్వమత ధీక్షను స్వీకరిం చేసి సంప్రదాయాలను ఆచరింపచేసారు. నేటికీ గౌఢీయ మఠస్తులు "మధ్వాచార్య శిష్యేణ" అని చెప్పుకుంటారు. శ్రీసత్యాధీశులవారే గౌఢీయమఠస్తులను మధ్వమత సాంప్రదాయము వైపు ఆకర్షింపచేసారని తెలుస్తోంది. శ్రీసత్యాధీశులు సంచారము చేస్తూ మార్గమధ్యమున అఖండ గోదావని నదితీరమునందలి రామహేంద్రవరానికి చేరువలో నున్న పెద్దాపురం గ్రామమునకు చేరుకోగానేశ్రీవారికి దేహమునందు అస్వస్థత కలిగినది. గోదావరితీరమునుండిరాజమహేంద్రికి తనను తీసుకొని వెళ్ళాలిసందిగా కోరుతూ అక్కడే బృందావనమునకు ఏర్పాట్లు చేయుల్సిందిగా ఆజ్ఞాపించారు. శ్రీసత్యాధీశుల మేనల్లుడు వెంకటాచార్యులూ తక్షణమేపెద్దాపురంలో జమ్మి వేదవ్యాసాచార్యులను మరియు పరిసర ప్రాంతములలో వున్న మధ్వగృహస్తుల సహకారముంతో శ్రీసత్యాధీశులను రాజమహేంద్రికి తీసుకోచ్చివారి బృందావనమును గోదావరి గట్టు సమీపమున నిర్మించారు. క్రీ॥శ॥ 1703వ సం॥ స్వభానునామ సం॥ ఆషాడ బ॥అమావాస్యనాడు శ్రీ సత్యాధీశులవారు బృందావన ప్రవేశం చేసారు. శ్రీవారి బృందావనానికి సేవ చేసుకుంటూ యాతగిరి వెంకటాచార్యుల కుటుంబం రాజమండ్రిలో స్దిరపడ్డారు. శ్రీసత్యాధీశులు మహా మహిమోపేతులయిన యతీశ్వరులు. ఉత్తరాధిమఠ పీఠాధిపతులైన శ్రీసత్యప్రియతీర్ధులు కీ॥శ॥ 1740 ప్రాంతములో దేశసంచారము చేయుచూ రాజమహేంద్రికి విజయం చేసారు. ఇక్కడ ఒక గృహస్థుని ఇంట శ్రీమూలరామదేవుని పూజచేసి భిక్ష స్వీకరించారు. ఆరాత్రి నిద్రించిన శ్రీసత్యప్రియునకు ఎవరో బెత్తముతో కొట్టినట్లు స్వప్నమయ్యెను శ్రీవారు ఉతిక్కిపడి చూడగా శ్రీసత్యాధీశులుప్రత్యక్షమయి "ఇచటనేనుండగా మరెక్కడో శ్రీమూలరామదేవుని పూజ చేయుదువా" "మూలరామదేవులను" నాకు చూపించవా అని కోపగించుకొన్నారట. శ్రీసత్యప్రియతీర్ధులు మరుసటి రోజు ఈ ఊరిలో ఏమైనా స్వామిజీల మూలబృందావనాలున్నాయా అని విచారణ చేయగా శ్రీసత్యాధీశుల వారి మూలబృందావనం ఉన్నదని తెలుసుకొని శ్రీవారి బృందావనంపై శ్రీమూలరామదేవుల వారి విగ్రాహలను ఉంచి మంగళహరతి చేసారని ఆనాటి ఉత్తరాధిమఠానికి చెందిన స్వామీజీలు రాజమహేంద్రికి విచ్చేసినచో మెదటి రోజు శ్రీసత్యాధీశతీర్ధ శ్రీపాదుల మూలబృందావనం ఎదుటనే సంస్ధానపూజచేయుటయేకాకబృందావనంపై మూలరామదేవుల విగ్రహలను ఉంచి మంగళహరతులు చేసే సంప్రదాయం ఆనవాయితీగా వచ్చింది. శ్రీసత్యాధీశులవారు అగ్నిఅంశ అని కొందరు మరికొందరు శేషాంశ సంభూతులని పెద్దలు చెప్పుచుండెడివారు. శ్రీసత్యాధీశులు వారి గురువులుండగానే బృందావనస్థులగుటవలన ఉత్తరాది మఠగురు పరంపరలోకి రాలేదు. కానిశ్రీసత్యప్రమోద తీర్ధులవారిని పలుమార్లు కలిసిన సమయంలో నేను మరియు స్వర్గీయ వై ఎస్ నరసింహారావు చేసిన విజ్ఞప్తికి అనుగ్రహించారు. తోలుత ఉత్తరాది మఠ సంస్కృత పంచాంగంలో శ్రీసత్యాధీశుల వారి ఆరాదన విషయాన్ని ప్రస్తావించి ఆ మరుసటి సంవత్సరం నుండి తెలుగుతోపాటు అన్నిభాష పంచాంగాలలో ముద్రించారు. తక్షణం శ్రీసత్యప్రమదతీర్ధ స్వామిజీని కలిసి సాష్టాంగ ప్రణామాలతో ధన్యవాదాలు తెలుపుకున్నాను. శ్రీసత్యాధీశ స్వామిజీ అంటే అపారమైన భక్తి మా జనకులు శ్రీయాతగిరి వెంకటకృష్ణమూర్తి ఆచార్ స్వంత ఖర్చుతో 1972 ఆప్రాంతంలో తిరుపతి నుండి వచ్చిగురువుల ఆరాధన కార్యక్రమం నిర్వహించుకుని తిరిగి తిరుపతి కి వెళుతుండేవారు. అలా అయిదు సంవత్సరాలపాటు సేవ చేసారు. వారుచేసిన గురు సేవ వల్ల మాకు స్వామిజీల వారి అనుగ్రహంతో పాటు మఠసేవచేసే భాగ్యం లభించిందనడంలో సందేహంలేదు.

**డా. యాతగిరి వేంకట పరశురామ్**

# నాటుసారాయి రహిత గ్రామంగా 'వాకలపూడి'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ కాకినాడ నార్త్ పరిధిలోని కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామంలో బుధవారం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.రామమోహన్‌రావు ఆధ్వర్యంలో సబ్ ఇన్‌స్పెక్టర్ బి.ఎన్.ఎస్.వరహాలు, కానిస్టేబుల్ కె.జ్యోతి, వాకలపూడి గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం.ఎస్.ఆర్.ఆంజనేయులు,పంచాయితీ సెక్రటరీ పి.పాండురంగరావు, విఆర్వో రాంబాబు మరియు గ్రామస్థాయి కమిటీ సభ్యులు కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం 2.0 పథకంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి, గ్రామంలో ప్రజలు నాటుసారాయి జోలికి వెళ్ళకుండా ఇతర జీవనోపాధి కల్పిస్తున్నామని, అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో మరియు సమన్వయంతో నాటుసారాయిని నిర్మూలించడం జరిగిందని, అందువలన వాకలపూడి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వాకలపూడి గ్రామాన్ని నాటుసారాయి రహిత గ్రామంగా ప్రకటిస్తున్నట్లు సిఐ కె.రామమోహన్ రావు తెలియజేశారు.

# సహకార సంఘం బోలోపేతానికి కృషి చేస్తా

**– సొసైటీ అధ్యక్షులు రామభద్రరాజు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం సహకార సంఘం అధ్యక్షులుగా బుధవారం ముదునూరి రామ బద్రరాజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా భారీ ఊరేగింపుతో ఆత్రేయపురం మండల టిడిపి మాజీ అధ్యక్షులు, వాడపల్లి దేవస్థానం కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు ఇంటి వద్ద నుంచి భారీ ఊరేగింపుగా సొసైటీ వద్దకు చేరుకున్నారు. మార్గమధ్యంలో అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సొసైటీ ఆవరణలో సొసైటీ అధ్యక్షునిగా ముదునూరి రాంబద్రరాజుతో పాటు సభ్యులుగా కాకిలేటి వెంకట్రావు, కట్టా అనురామ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికైన రామభద్రరాజు మాట్లాడుతూ సహకార సంఘం బలోపేతానికి శాయ శక్తుల కృషి చేస్తానని, రైతులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు కరుటూరి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు, బాబు రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యనిర్వహక కార్యదర్శి ముళ్ళపూడి భాస్కరరావు, మాజీ ఎంపీపీ పిఎస్ రాజు, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ తోటకూర సుబ్బరాజు, మద్దూరు సుబ్బారావు, మెర్ల రాము, జజ్జవరపు శ్రీహరి, దండు సీతారామరాజు, దొడ్డపునేని త్రినాథ్ కూటమి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్







**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ & పి.జి కళాశాలలో జూలై 23వ తేదీన చంద్రశేఖర్ ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చేసిన ఉద్యమాలను స్మరించుకుంటూ జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు కళాశాల పిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. చంద్రశేఖర్ ఆజాద్ ఇప్పుడు మధ్యప్రదేశ్‌గా పిలువబడుతున్న భాబ్రిలో 1906 జూలై 23న జన్మించారని ఆదిత్య డిగ్రీ మరియు పి.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి యి వి యల్ నాయుడు ప్రస్తావించారు. అతను భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో తీవ్రవాద యువకుల బృందానికి నాయకత్వం వహించి స్వాతంత్ర్య రాజ్య ప్రతిస్థాపనకు కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రు, సర్ధార్ వల్లభాయ్ పటేల్, రాణిలక్ష్మీబాయి చంద్రశేఖర్ ఆజాద్‌లాంటి మరిఎందరో కృషి అకుంటిత దీక్ష ప్రతిఫలమే ఈరోజు మన స్వేచ్ఛా జీవితం అని అన్నారు. ఇలాంటి మహనీయులకు మనం ఇవ్వగలిగేది వాళ్ళని స్మరించుకోవటమే అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఆజాద్ జీవితచరిత్రను త్యాగాన్ని వివరించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసారు అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్. వాలంటిర్లు మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే 'మన్యం' గ్రామాల అభివృద్ధి

– ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మన్యం గ్రామాల అభివృద్ధి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి అన్నారు.గిరిజన సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో బొజ్జిరెడ్డి బుధవారం భేటీ అయ్యారు. గిరిజన సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందన అద్భుతంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సొళ్ల బొజ్జీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం గిరిజన ప్రాంతాలలో పలు సమస్యలు వివరించారు. ముఖ్యంగా పోలవరం నిర్వాసితుల పునరావాసం, వర్షాకాలం కావడంతో గోదావరి నది ప్రవాహంతో వరదలు కారణంగా ముంపు ప్రాంతాల అయినటువంటి ఎటపాక, వి ఆర్ పురం, కూనవరం, చింతూరు, వేలేరుపాడు కుక్కునూరు, పోలవరం పరిసర ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి భారీ నష్టం నుండి కాపాడాలని కోరామన్నారు. వారికి పూర్తిస్థాయి పునరావాసం కల్పించి, నష్టపరిహారం చెల్లించినట్లయితే, వారికి కేటాయించిన పునరావాస కాలనీలకు వారు తరలిపోతే ఈ సమస్య ఉండదని, ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టి చర్యలు తీసుకోవాలని బొజ్జిరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు.శ్రీ కాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో వర్షాకాలం కావడంతో వాగులు గడ్డలు, కాలువలు పొంగడం వల్ల రోడ్డు రవాణా వ్యవస్థ స్తంభించిపోయి, గిరిజనులు సతమతం అవుతున్నారని, వాగులు గెడ్డలు పై వంతెన్ల నిర్మాణాలు చేపట్టాలని, గిరిజన ప్రాంతాలలో రోడ్డు రవాణా వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే కనెక్టివిటీ రోడ్లు సదుపాయం కల్పించాలని, వాటి ద్వారా డోలీ మోతలకు ఫుల్ స్టాప్ పెట్టవచ్చని సీఎం చంద్రబాబుకు వివరించారు. గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి చర్చించడం జరిగింది.

ఆ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకోమని కలెక్టర్లను ఆదేశిస్తామని, మీరు సమస్యలను పరిశీలించి ఒక నివేదిక ప్రభుత్వానికి అందివ్వాలని కోరారన్నారు. మరోసారి అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ పెడదామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా అన్నారని బొజ్జిరెడ్డి పేర్కొన్నారు.

# పేద బాలుడు వైద్యానికి ఆదిత్య ఎన్.ఎస్.ఎస్. విద్యార్థుల విరాళం

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ విద్యార్థులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. పేద బాలుడు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు లేక సరైన వైద్యం తీసుకొనలేకపోతున్నాడనే సమాచారం తెలుసుకొని ఎన్.ఎస్.ఎస్. యూనిట్ విద్యార్థులు తమ పాకెట్ మనీ నుండి విరాళాలు సేకరించి రూ. 68000 బాలుడు బంధువులకు అందజేసినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. విద్యార్థి దశ నుంచి సేవా భావం కలిగి సమాజానికి సేవచేయాలనే జిజ్ఞాస కలిగి ఉండటం అభినందనీయం అని డా. శ్రీనివాస రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ అఫైర్స్ డీన్ డా. డి. కిషోర్, ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ డా. ఐ.వి. వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. బాలుడు కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.



# 'ఉపాధి' బకాయిలు చెల్లించాలని ధర్నా




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పని బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఏజన్సీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గంగవరం మండలంలో బుధవారం ధర్నా నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేసిన కూలీలకు ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధి హామీ పనులను రెండు వందల రోజులకు పెంచాలని, రోజు కూలీ వేతనం ఆరు వందల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేసారు. ఉపాధి పథకంలో జరుగుతున్న అవినీతి, అవకతవకలు సరిచేయాలని డిమాండ్ చేస్తూ ఏజెన్సీ గిరిజన సంఘం, రైతుకూలీ సంఘం(ఆంధ్రప్రదేశ్)ఆధ్వర్యంలో గంగవరంలో ప్రదర్శన, ధర్నా చేశారు. మొదట కొత్త గంగవరం వై.జంక్షన్‌లో ఎర్ర జెండాలతో మానవహారం నిర్వహించారు. అక్కడనుండి పాత గంగవరం యంపిడిఓ కార్యాలయం వరకు నినాదాలతో ప్రదర్శన చేశారు. అనంతరం యంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి కొండమొదలు సర్పంచ్, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు వేట్ల విజయ, రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహాయ కార్యదర్శి వంజం జోగారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి ఇప్పటివరకు పని చేసి, వందరోజులు పూర్తి అయినప్పటికీ ఇప్పటి వరకు అనేక మందికి వేతన బిల్లులు చెల్లించలేదని, ఈ పనుల్లో అవినీతి అనేక అవకతవకలు జరుగుతున్నాయని, ఇటీవల రాజవొమ్మంగి, ఆ తర్వాత గంగవరం మండలం జగ్గంపాలెం పంచాయితీలో తొమ్మిది లక్షలు అవినీతి జరిగిందన్నారు. మారేడుమిల్లి మండలంతో పాటు ఇలా ఏజన్సీ ప్రాంతంలోని అన్ని మండలాల్లో జరుగుతున్నాయని, వీటన్నిటి పై విచారణ చేయాలని, అలాగే క్షేత్రస్థాయిలో జరిగే అవకతవకలను సరిచేసి సక్రమంగా పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి పథకం గురించి వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ను ఎత్తివేసే కుట్రలు జరుగుతున్నాయని,

అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించుకుంటూ వస్తున్నారని విమర్శించారు. ఉపాధి పథకం పనులు రెండు వందల రోజులకు పెంచి, రోజు కూలీ వేతనం ఆరు వందల రూపాయలకు పెంచి, దానికి తగిన నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఆ విధముగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని, అందుకోసం ప్రజలు పోరాడాల్సిందిగా పిలుపునిచ్చారు. అనంతరం డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని యంపిడిఓ కు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏజెన్సీ గిరిజన సంఘం, రైతుకూలీ సంఘం(ఆంధ్రప్రదేశ్) నాయకులు, కార్యకర్తలు వేట్ల సత్యనారాయణ, తాటి బుల్లబ్బాయి, వి.శ్రీరాములు, పీసా కమిటి కార్యదర్శి కోండ్ల రామిరెడ్డి నాయకత్వం వహించారు.

# మా జిల్లాలో విద్యార్థులకు నూతన హాస్టల్స్ నిర్మాణానికి సహకరించండి

– కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్‌జీని కోరిన ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గం ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజన కింద విద్యార్థుల హాస్టళ్లను నిర్మించేందుకు సహకరించాలని కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్‌జీ ని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలు లేదా అద్దె ప్రాంగణాల్లో పనిచేస్తున్న అసౌకర్యాలతో ప్రస్తుతం ఉన్న హాస్టళ్లు సరిపోవని మరియు శిథిలావస్థకు చేరిన హాస్టళ్ల పరిస్థితులను కేంద్ర మంత్రికి వివరించారన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి మొత్తం 11 హాస్టళ్లను నిర్మాణం కోసం గుర్తించారని ఈ ప్రాంతంలోని షెడ్యూల్డ్ కుల విద్యార్థుల విద్యా సంక్షేమానికి ఈ హాస్టళ్లు కీలకమని తెలిపినట్లు చెప్పారు. ఈ హాస్టళ్లలో నాలుగు హాస్టళ్లకు ప్రతిపాదనలు నేరుగా అందించడంతో, పీఎం అజయ్ పోర్టల్ కింద అప్‌లోడ్ చేశామని మంత్రికి వివరించినట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో విద్యార్థులకు అవసరమైన నూతన హాస్టళ్ల నిర్మాణానికి త్వరలోనే ఆమోదం పొందే విధంగా కృషి చేస్తానని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

# తమ్మన్నదొర వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** తొలి మన్యం వీరుడు కారం తమ్మన్న దొర వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని ఏపి ఆదివాసీ జేఏసీ డిమాండ్ చేసింది. ఈనెల 25వ తేదీన తొలి మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు కారం తమ్మన్న దొర 145వ వర్ధంతి సందర్భంగా ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఏపి ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ భారత దేశంలో 1857 తిరుగు బాటుకు ముందే కారం తమ్మన్న దొర బ్రిటిష్ వారిపై ఆంధ్ర ప్రాంతంలోని రంపచోడవరం కేంద్రంగా రంప తిరుగుబాటు 1839 నుండి 1847 వరకు జరిగిందన్నారు. రంప తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కారం తమ్మన్న దొర పాత తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరం మండలం బంధపల్లి గ్రామానికి చెందిన కోయ ముఠాదార్ అన్నారు. ఐదుగురు ముఠాదారుల మద్దతుతో 30 మందితో కూడిన బలియమైన సాయుధ బృందాన్ని ఏర్పాటు చేసుకొని బ్రిటిష్ వారిపై దఫా దఫాలుగా యుద్ధం చేశారన్నారు. బ్రిటిష్ వారిని భారతదేశం నుండి ఎలాగైనా తరిమికొట్టాలని జరిగిన పోరాటంలో 25 జులై 1880లో వీరమరణం పొందారన్నారు. కాబట్టి ఇంతటి ఘన చరిత్ర కల్గిన కారం తమ్మన్న దొర 145వ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి, నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో ప్రజారంజక పాలన

**– సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో ప్రజారంజక పాలన నడుస్తోందని, కూటమి ప్రభుత్వంపై ప్రజలు సానుకూలంగా ఉన్నారని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక 39 వ డివిజన్ నందు శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ మల్లిపూడి నాగ దీపిక వీరేంద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాసనమండలి సభ్యులు పేరా బత్తుల రాజశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ పాల్గొని డివిజన్లో పర్యటించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు వివరించి వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అడుగడుగునా స్థానిక ప్రజలు పూల వర్షంతో నీరాజనం పలికారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం నిర్వహించి గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహార కిట్లు అందించి ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన సుమారు 7 లక్షల రూపాయలు చెక్ లను బాధిత కుటుంబాలకు మంత్రివర్యులు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మోటార్ లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి మంత్రి వర్యులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చేతుల మీదుగా పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో ప్రజారంజక పాలన నడుస్తోందని, కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సానుకూలంగా ఉన్నారని, వైసిపి పార్టీ గత ఐదేళ్లలో చేసిన అవినీతి అప్రజాస్వామిక విధానాలను ప్రజలు మరువలేదని, గత వైసిపి పాలకులు దోపిడీయే ధ్యేయంగా పాలన సాగించారని, నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే తల్లికి వందనం, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్ల పెంపు సంక్షేమ పథకాలను దిగ్విజంగా ప్రజలకు అందజేయడం జరిగిందని, రాబోయే ఆగస్టు 15 నుంచి మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయడం జరుగుతుందని, అదే విధంగా ఆటో కార్మికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలు భయపడి బతకవలసిన పరిస్థితి నెలకొందని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కాకినాడ నగరంలో గంజాయిని పూర్తిగా అరికట్టడం జరిగిందని, గత ప్రభుత్వంలో మంత్రులు ఆఫీసులకే పరిమితమై పాలన సాగించారని, నేడు కూటమి ప్రభుత్వంలో మంత్రులు ఎమ్మెల్యేలు నేరుగా ప్రజల్లోకి వెళ్లి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, సుంకర పావని తిరుమల కుమార్, తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, ఎ.వి.డి.మెంటారావు, ఎం.డి.ఖాన్, ఎస్.కె.రహీమ్, ఒమ్మి బాలాజీ, పలివేల రవి అనంత కుమార్, కొల్లాబత్తుల అప్పారావు, చింతలపూడి రవి, చింతా పేర్రాజు, పెనుపోతు రాము, పెనుపోతు జీవరత్నం, తుమ్మల సునీత, దాసరి శ్రీను, ముత్యం, అల్లం రాజు, ఎలుపే శ్రీనివాస్, మట్ట చిన్ని, పట్టా ధనలక్ష్మి, పాలెపు రాజు, ఓలేటి పాండురంగ, బలసాడి శ్రీను, చొక్కా నానాజీ, రాముడు, వెలుగుబంటి రమణ, కాజా షేక్, తూరంగి లోకేష్, కొండపల్లి ఉమాశంకర్, అనిల్ కుమార్ జగన్నాథం, సవరపు సతీష్, శంకర్, కాలిద్ సఫల మహమ్మద్, దేవు జయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజమే పి4 ప్రధాన లక్ష్యం







**– జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** పేదరికం లేని సమాజమే పి4 ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని వక్కలంక గ్రామంలో పి4 రీవాల్యుయేషన్ సర్వే గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు 20% మంది పేదలను గుర్తించి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతూ సమాజంలో ఆర్థిక అసమానతలను రూపుమాపే యజ్ఞాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. గ్రామంలో పూర్వపు సర్వే ద్వారా 64 మంది బంగారు కుటుంబాలను గుర్తించామని రీవాల్యుడేషన్ సర్వేలో ఆ జాబితాలో 31 మంది అనర్హులుగా తేలిందన్నారు. మిగిలిన 33 మందిలో వీరిలో ఇద్దరు మరణించడం జరిగిందని, మిగిలిన 31 మంది అర్హులతో పాటుగా అదేవిధంగా రీవాల్యుడేషన్ సర్వేలో మరో 17 మంది బంగారు కుటుంబాలను ఎంపిక చేసామన్నారు. మొత్తం గ్రామంలో అర్హులను 48 మంది బంగారు కుటుంబాలను గుర్తించినట్లు వెల్లడించారు. గ్రామాలలో అత్యంత ధనికులైన 10% మంది మార్గదర్శకులను గుర్తించి బంగారు కుటుంబాలకు దత్తతనిచ్చేలా ఈ యొక్క వేదికలను నిర్వ హించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బంగారు కుటుంబాలను గుర్తించి వారికి సహకరించాలని పి4 విజయవంతం చేయాలని ఆయన కోరారు. పేదరిక నిర్మూలన ప్రభుత్వ లక్ష్య మని ప్రతి సచివాలయ పరిధిలో బంగారు కుటుంబాలను గుర్తించే గురుతర బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆర్థికంగా సమాన అవకాశాలు పొందే విధంగా పి4 పథకానికి ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. పేదల జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో ఉన్నవారిని గుర్తించి పేదరికం దూరం చేయడమే లక్ష్యంగా సచివాలయ సిబ్బంది ప్రజల్లోకి విస్తృతంగా ఈ పథకాన్ని తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ మురళీకృష్ణ, తాసిల్దార్ చిన్నబాబు, సర్పంచి వాసంశెట్టి రేవతి, గ్రామ పెద్దలు, మార్గదర్శకులు, బంగారు కుటుంబాల సభ్యులు, మండల, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణకు ప్రజలు సహకరించాలి

**– పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**

**– జిల్లా పంచాయతీ అధికారి కె.రవికుమార్**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** చెత్త సేకరణకు ప్రజలు సహకరించాలని అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారి కె. రవికుమార్ అన్నారు. జిల్లాలో ఉన్న గ్రామాలలో చెత్త సేకరణ పై పరిశీలనలు చేపట్టే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన గండేపల్లి. మల్లేపల్లి గ్రామపంచాయతీలకు విచ్చేసి ఆయా గ్రామాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే స్వచ్ఛందంగా చెత్త సేకరణకు పారిశుద్ధ్య కార్మికులతో సహకరించాలని అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని ప్రజలను కోరారు. అదే విధంగా గ్రామపంచాయతీ కార్మికులు చెత్త సేకరణ పై ప్రతిరోజు వస్తున్నారా లేదా అన్న దానిపై ఆరా తీశారు. ప్రతి ఇంటి వద్ద తడి చెత్త పొడి చెత్త వేరె వేరే తీసి ఉంచితే పంచాయితీ కార్మికులే వచ్చి తీసుకుని వెళతారని ఆయన సూచించారు. ముఖ్యంగా అంటు రోగాలు వచ్చే కాలమని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ వారి వారి గృహాలతో పాటు పరిసరాలు పరిశుభ్రత ముఖ్యమని గమనించాలని కోరారు. దీనికి ముందుగా గండేపల్లి, మల్లేపల్లి గ్రామాలలో పారిశుధ్యం తీరుపై పరిశీలించారు. ఈయన వెంట డివిజనల్ పంచాయతీ అధికారిని కె. బాలామణి, డిప్యూటీ ఎంపీడీవో ఐ ఎన్. శ్రీనివాస్, డి పి ఆర్ సి గణేష్, పంచాయతీ కార్యదర్శి కె.వి.ఆర్ ఫణేంద్ర తదితరులు ఉన్నారు.

## ముక్కామలలో పెరవలి పిహెచ్‌సి ఆధ్వర్యంలో డెంగ్యూ అవగాహన సదస్సు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో జూలై 23వ తేదీ బుధవారం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ముక్కామల హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ వద్ద" జాతీయ డెంగ్యూ మాసోత్సవం జూలై 2025" అవగాహన కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ప్రసాద్ డాక్టర్ ఆర్.ఎస్.ఎస్.వి. ప్రసాద్ వారి ఆధ్వర్యంలో సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మాట్లాడుతూ "డెంగ్యూ వ్యాధి రాకుండా చెక్, క్లీన్,కవర్ పద్ధతిని పాటించాలని ఎందుకంటే వర్షాకాలం అన్ని రోజులు అంటే ప్రతీ రోజూ డ్రైడే పాటించడం ద్వారా మాత్రమే డెంగ్యూ బారిన పడకుండా వీలవుతుందని, ఎందుకంటే ఈ వర్షాకాలం దోమలు తమ సంతానాన్ని ఉత్పత్తి చేయడానికి అనువైనకాలమని,అందువలన గృహాలలో ఉండే పాత ఫ్రిజ్ వెనుక ఉండే వేస్ట్ వాటర్ కంటైనర్ లోని నీటిని, గృహాల ఆవరణలో ఉండే నిరుపయోగ సామాగ్రిలో ఉన్న నీటిని ఎప్పటికపుడు తొలగించుకోవాలని,నీటి నిల్వ పెట్టుకునే పాత్రలపై విధిగా మూతలు ఉంచాలని మరియు డ్రైన్ లలో చెత్త వేయకుండా ఉండడం ద్వారా దోమ పుట్టుకకు బ్రేక్ వేయాలని,జీవనశైలి ఆరోగ్యకరంగా ఉండాలని, అందుకు అనుగుణంగా వ్యక్తిగత శుభ్రత,పరిసరాల పరిశుభ్రత చేతులు శుభ్రత పాటించడంతో పాటూ,కాచి చల్లార్చిన నీటిని త్రాగడం,ఆహార పదార్థాలను ఉంచిన పాత్రలపై విధిగా మూతలు ఉంచడం చేయాలని" కోరారు.ఈ కార్యక్రమంలో తణుకు ఫైలేరియా కంట్రోల్ యూనిట్ సూపర్వైజర్ కె. సత్యన్నారాయణ,పి. హెచ్.సి.హెల్త్ సూపర్వైజర్ యు.రాజేష్, హెల్త్ అసిస్టెంట్ సి. హెచ్.వెంకటపతి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ, సైనిక్ సంక్షేమ నిధికి డ్వామా నుంచి భారీ విరాళాలు

**- కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో 35,400 మంది ఉపాధి హామీ కూలీలు సాయుధ దళాల పతక దినోత్సవ నిధికి విరాళం ఇవ్వడం తూర్పు గోదావరి జిల్లాకే గర్వ కారణమని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యత్వ నమోదు కోసం రూ.2.20 లక్షల చెక్కును, అలాగే సైనిక్ సంక్షేమ నిధికి ఉపాధి హామీ కూలీల తరపున సేకరించిన రూ.3.54 లక్షల చెక్కును జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.నాగమల్లేశ్వర రావు చేతుల మీదుగా, జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రతినిధులకు అందజేశారు. సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో రెడ్ క్రాస్ కార్యకలాపాలు మరింత విస్తరించాలని,అందుకు ప్రభుత్వ ఉద్యోగులు, యువత, ప్రజలు తమ వంతుగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.జిల్లా నీటి యాజమాన్య సంస్థలో పనిచేస్తున్న 200 మంది అధికారులు, సిబ్బంది రెడ్ క్రాస్ సొసైటీలో లైఫ్ టైమ్ సభ్యత్వానికి రూ.2.లక్షలు 20 వేలను చెల్లించినట్లు వివరించారు. సభ్యత్వ నమోదుతో పాటుగా రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలలో భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు.

**-ఉపాధి హామీ కూలీల విరాళం :**

ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు లు కలిగిఉన్న 35,400 మంది కూలీలు ఒక్కొక్కరూ రూ.10 చొప్పున సైనిక సాయుధ దళాల పతక దినోత్సవ నిధికి విరాళంగా ఇచ్చిన రూ.3 లక్షల 54 వేల్ మొత్తాన్ని, సైనిక సంక్షేమ అధికారి సత్య ప్రసాద్‌కు కలెక్టర్ చేతుల మీదుగా అందచేశారు. దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించే సైనిక కుటుంబాల కోసం ప్రతి ఏడాది డిసెంబర్ 7న నిర్వహించే పతక దినోత్సవానికి పురస్కరించుకుని ఇటువంటి విరాళాలను సేకరించి సాయుధ పతక నిధికి జమ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఎం. నాగమల్లేశ్వర రావు, ఏపీడీ బి. రామ్ ప్రసాద్, డ్వామా డి వి వో కె. రత్న కుమారి, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి సత్య ప్రసాద్, డ్వామా ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీఎం హామీల అమలు పర్యవేక్షణకు కలెక్టర్ ఆకస్మిక పరిశీలన

**- మలకపల్లిలో పోసిబాబు, సుజాత కుటుంబాలను కలెక్టర్ పి ప్రశాంతి సందర్శన**



**తాళ్ళపూడి, మేజర్ న్యూస్ :** మలకపల్లి గ్రామంలో సీఎం కాన్వాయ్‌లో ప్రయాణించిన కామన్ మ్యాన్ సనమండ్ర పోసిబాబు కుటుంబం, అలాగే "పీ-4" కార్యక్రమంలో పాల్గొన్న ములపర్తి సుజాత కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల అమలు పురోగతిని బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూలై 1వ తేదీన ముఖ్యమంత్రి గ్రామ పర్యటన సందర్భంగా పోసిబాబు కుటుంబ ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకుని, నివాస నిర్మాణం మరియు ఉపాధి అవకాశాల కోసం చేయూతగా సహాయాన్ని అందించేందుకు అధికారులను ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే, ములపర్తి సుజాత కుటుంబానికి కూడా స్వంత ఇంటి నిర్మాణానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విషయాన్ని ఆమె తెలిపారు. ఈ హామీలను 100 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. పోసిబాబు కుటుంబాన్ని తాను స్వయంగా దత్తత తీసుకున్నట్లు తెలియజేసిన కలెక్టర్, వారి గృహ నిర్మాణ పనులను ఆగస్టు 15వ తేదీలోపు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవనోపాధి దృక్పథంతో ప్రతిపాదించిన గోకులం షెడ్యూల్ నిర్మాణానికి మంజూరు ఉత్తర్వులు తక్షణమే జారీ చేసి, పనులను వేగంగా పూర్తి చేయాలని ఎంపిడివోను ఆదేశించారు.ఈ సందర్భంగా మలకపల్లి గ్రామంలో సనమండ్ర పోసిబాబు, ములపర్తి సుజాత గృహ నిర్మాణ పురోగతిని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలి ంచారు. సంబంధిత శాఖలతో సమన్వయం కలిగి పనుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ పర్యటనలో హౌసింగ్ ఇంచార్జ్ పీడీ ఎస్. భాస్కర్ రెడ్డి, డీఈ టి. శేఖర్ బాబు, తహసీల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపిడివో రెడ్డి, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పిఠాపురంలో "హరిహర వీరమల్లు" సందడి

**- బైక్ ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్న జనసైనికులు**
**- థియేటర్ వద్ద భారీ కేక్ కట్ చేసిన పిఠాపురం ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్**





**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన "హరిహర వీరమల్లు" చిత్రం విడుదల సందర్భంగా పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గం పిఠాపురంలో సందడి నెలకొంది. స్థానిక పాదగయాక్షేత్రం నుండి ఉప్పాడ సెంటర్ వరకు పురవీధుల్లో జనసైనికులు బైక్ ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. చిత్ర ప్రదర్శన జరుగు వెంకటేశ్వర థియేటర్ వద్ద పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ భారీ కేకును కట్ చేసి అభిమానులకు అందించి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

ఈ సందర్భంగా మర్రె డ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ...

తమ నాయకుడు, అందరి అభిమాన హీరో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన "హరిహర వీరమల్లు" చిత్రం కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారని, ఈ చిత్రం ఘన విజయం సాధించి రికార్డులను తిరగరాస్తుందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ, జనసేన పార్టీ అధినేతగా పార్టీ కోసం కష్టపడుతూ... ఉన్న కొద్ది సమయంలోనే ఈ చిత్రాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. హరిహర వీరమల్లు చిత్రం విడుదల సంబరాల్లో... పిఠాపురం జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్, మురాల శెట్టి సునీల్ కుమార్, తిలగం శెట్టి వెంకటేశ్వరరావు, పిల్లా శివశంకర్, బి.ఎన్ రాజు, బాలిపల్లి రాంబాబు, బండి రవి, ఊటా నాని బాబు మరియు అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు

## పొలం పిలుస్తుంది ద్వారా రైతులు అవగాహన పెంపొందించుకోవాలి



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఉప్పలపాడు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ రెడ్ల శ్రీరామ్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ జి శ్రీనివాస్ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, వరి నారుమడులలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ఎరువుల యాజమాన్యం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీరామ్ మాట్లాడుతూ కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డులను తక్షణమే చేయించుకోవాలని తెలియజేశారు. ప్రతి ప్రతి రైతు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవలసిందిగా తెలియచేశారు. 100% రాయితీపై విలువ మరియు గట్ల మీద నాటుకోవడానికి కందులు ఉన్నాయని అవసరమైన రైతులు రైతు సేవ కేంద్రంలోకి వచ్చి తీసుకువచ్చు అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి శ్రీవల్లివారు మాట్లాడుతూ ఉద్యాన శాఖలో జీడి మామిడి ఆయిల్ ఫామ్ మరియు మామిడి పంటలపై ప్రస్తుతం జరుగుతున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లు ఎవరైనా రైతులు వేయించుకుంటానంటే ఇవ్వడానికి పథకం అమల్లో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడబాల వీరాంజనేయులు, ఏఈఓ పి చంద్రమౌళి, విహెచ్ఎ సాయి కిరణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా అంతరాయం

**పెరవలి, మేజర్ న్యూస్ :** జూలై 25 శుక్రవారం ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 33 కెవి ఎస్.వి.ఆర్ ఫీడర్ పై ఆర్డి ఎస్ఎస్ మరియు మరమ్మత్తుల చేయు నిమత్తం 33/11 కె.వి మల్లేశ్వరం సబ్‌స్టేషన్ పరిధిలో కల అన్నవరప్పాడు, మల్లేశ్వరం,కడింపాడు,పిట్టలవేమవరం, గ్రామములకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును. వ్యవసాయ విద్యుత్ ఉదయం 5:00 గంటల నుండి 7:00 గంటల వరకు మరియు 12:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఇవ్వబడును.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఎన్ నారాయణ అప్పారావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ నిడదవోలు వారు కోరారు.

## వాట్సాప్ ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం

**-అందుబాటులో వాట్సాప్ నెంబరు 89779 35601**
**-జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం నగర ప్రజలు, జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుధ్యం, ఇంటి పన్నులు, మురుగు నీటి పారుదల, త్రాగునీరు, రోడ్డు మరమ్మ తులు, ట్రాఫిక్ సమస్యలు, ధ్రువీకరణ పత్రాల వంటి వివిధ సమస్యలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నేరుగా తెలియజే యేందుకు ప్రత్యేక వాట్సాప్ నెంబరు 89779 35601 ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్, కమిషనర్ పి. ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. 89779 35601 నెంబరుకు నగర, జిల్లా పౌరులు తమ పేరు, సమస్య వివరాలు, నివాస ప్రాంతం సమాచారం సహా సందేశం పంపితే, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరి ంచడం జరుగుతుందని కలెక్టర్ తెలియ చేశారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా, వేగంగా అందించాలన్న ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నామని పేర్కొన్న కలెక్టర్, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు రాయితీలు

– ఉద్యాన శాఖ అధికారిణి సత్య శైలజ



పెద్దాపురం, మేజర్ న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రైతులకు రాయితీలు అందజేయడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం ఉద్యానవన శాఖ అధికారిణి కె.సత్యశైలజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఎన్ఎంఇఓ ద్వారా ఆయిల్‌పామ్ సాగుకు ఒక హెక్టారుకు రూ.29వేల రూపాయలు రాయితీ (193 ప్లాంట్‌లకు) మొక్కలను ఉచితంగా అందజేయడంతో పాటు తోట కాపుకు వచ్చే 4 సంవత్సరాల వ్యవధిలో మొక్కలకు ఎరువులు పెట్టుకునే నిమిత్తం ఒక హెక్టారుకు రూ.5250/– చొప్పున నాలుగు సంవత్సరాలు మరియు అంతర పంటల నిమిత్తం ఒక హెక్టారుకు రూ.5250 నాలుగు సంవత్సరాల పాటు రైతుల బ్యాంక్ అకౌంటులో నేరుగా జమ చేయడం జరుగుతుందని, హార్టికల్చర్ అధికారిణి సత్యశైలజ తెలిపారు. అలాగే ఆర్.కె.వి.వై., ఎం.ఐ.డి.హెచ్ పథకాల ద్వారా పండ్లు మరియు పూల తోటల అభివృద్ధికి పది కొత్తమామిడి సాగుకు (హెక్టారుకు) రూ.50వేలు, జీడిమామిడికి రూ.30వేలు, బొప్పాయికి రూ.30వేలు, జామకు రూ.80వేలు, డ్రాగన్ ఫ్రూట్స్‌కు రూ.2లక్షల 70వేలు, పూలసాగుకు రూ.20వేలు, అదేవిధంగా హైబ్రిడ్ కూరగాయల సాగుకు హెక్టారుకు 3వేలు, పందిరి హైబ్రీడ్ కూరసాగుకు రూ.24వేలు రైతులకు రాయితీలు అందించడం జరుగుతుందని అదేవిధంగా ఆయిల్‌పామ్ మరియు కొబ్బరి ముదురు కోకో పంట సాగుకు రూ.30వేలు రాయితీలు అందజేయడం జరుగుతుందని హార్టికల్చర్ అధికారిణి సత్యశైలజ తెలిపారు. ఎపిఎంఐపి ద్వారా 5ఎకరాల లోపు రైతులకు డ్రిప్‌నకు 90శాతం రాయితీ, ఎస్సి, ఎస్టి రైతులకు వందశాతం రాయితీ, 5–10 ఎకరాల రైతులకు 70శాతం రాయితీ, 5 ఎకరాలు పైబడిన రైతులకు 50శాతం రాయితీ, స్ప్రింకర్లకు 60శాతం రాయితి ప్రభుత్వం ద్వారా అందజేయడం జరుగుతుందని, కావున రైతులు సబ్సిడి పథకాలను సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని హార్టికల్చర్ అధికారిణి సత్యశైలజ తెలిపారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో భారతమాత ముద్దుబిడ్డల జయంతి వేడుకలు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో లోకమాన్య బాలగంగాధర తిలక్, చంద్రశేఖర్ అజాద్‌ల జయంతి నిర్వహించి, నివాళులు అర్పించినట్లు ఆదిత్య డిగ్రీ పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి. ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. జాతిజనుల స్వరాజ్యం కోసం బలిదానమైన భరతమాత ముద్దుబిడ్డలైన బాలగంగాధర తిలక్, ఆజాద్‌ల జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ దుష్ట ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టించి, జీవించినా మరణించినా దేశం కోసమే అని గుండెన్నిండా దేశభక్తి నింపుకున్న దేశభక్తులు లోకమాన్య తిలక్, అజాద్‌లని అన్నారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా చిత్రలేఖనం వేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలలు సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి అశ్విని మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.




## అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం తణుకుకు చెందిన సప్పా బాలకృష్ణ, ప్రశాంతి దంపతులు రూ.25,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

# చెప్పిన సమయానికి బటన్ నొక్కడం జగన్మోహన్ రెడ్డికే సాధ్యం

– కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది
– మాజీ ఎంపీ, పిఠాపురం వైస్సార్సీపీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్



పిఠాపురం, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, చెప్పిన సమయానికి బటన్ నొక్కి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్, మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఠాపురం మండల అధ్యక్షులు అడపా రఘు అధ్యక్షతన స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో పిఠాపురం మండల వైఎస్సార్సీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ... బటన్ నొక్కడం పెద్దపని అంటూ గతంలో విమర్శించిన వారు... ఇప్పుడు ఆ బటన్ నొక్కలేక చేతులెత్తేసారని, ఆడబిడ్డ నిధి పథకం ద్వారా మహిళలకు ప్రతినెలా రూ. 1500 రూపాయలు ఇస్తామంటూ ఎన్నికల్లో కూటమి నాయకులు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ఆ పథకం అమలు చేయాలంటే ఆంధ్రా ని అమ్మాలంటూ మాట్లాడుతున్నారని, ఇది ఒక విధంగా మహిళలను మోసగించడమేనన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషిచేసి రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేంతవరకు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉలవల భూషణం, వర్ధినిడు సుజాత, అల్లవరపు నాగమల్లేశ్వరి, బండి సుబ్బులు, జవ్వాది కృష్ణ మాధవరావు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుష్ప సినిమా తరహాలో గోవుల అక్రమ రవాణా

– చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు



కిర్లంపూడి, మేజర్ న్యూస్ : పుష్ప సినిమా తరహా మాదిరి గుమ్మడికాయలు మాటున గోవులను అక్రమంగా తరలిస్తున్న వ్యాన్ ను బుధవారం పోలీసులు ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారు. కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో అశోక్ లేలాండ్ మినీ వాహనం క్రింద భాగంలో అర ఏర్పాటు చేసి అందులో గోవులను ఉంచి ఎవరికి కనపడని విధంగా పైన గుమ్మడికాయ మూటలతో కప్పి ఉంచడాన్ని పోలీసులు గమనించారు. వెంటనే వ్యాన్ పైన ఉన్న గుమ్మడికాయ మూటలు కిందకు దించి అందులో రెండు ఆవులు, ఎనిమిది గిత్తలు ఉన్నట్లు గుర్తించారు. వ్యాన్ ను కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## టీబీ వ్యాధి పట్ల అధైర్యపడవద్దు



కొత్తపేట, మేజర్ న్యూస్ : టిబీ హారేగా దేశ్ జీతేగా కార్యక్రమం ద్వారా ప్రజల్లో టీబీ వ్యాధిపై అవగాహన కల్పించాలని కొత్తపేట సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు అన్నారు.భారత్ లో టీబీ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా స్థానిక బాలయోగి పేట వద్ద అవిడి పి.హెచ్.సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంటు వ్యాధులలో అత్యధిక సంఖ్యలో మరణాలకు టీబీ కారణమవుతోందని పేర్కొన్నారు.ఈ వ్యాధి నివారణ మరియు చికిత్స కోసం ప్రభుత్వం ఉచిత సౌకర్యాన్ని అందిస్తుందన్నారు.ఈ వ్యాధి పట్ల అధైర్యపడకుండా చికిత్సతో,ఖచ్చితంగా ఈ వ్యాధి నుండి బయటపడవచ్చని సూచించారు.అనంతరం వ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీళ్ల మారుతీ, తెదేపా నాయకులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, బయ్యే రాంబాబు, ఆశీర్వాదం, డా.శ్రీ దివ్య,రామలింగేశ్వర రావు,సద్గుణ రావు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచార గృహాలపై పోలీసుల దాడులు

– 7గురిపై బైండోవర్ కేసులు



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పి జి.బిం దుమాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్పి డి.శ్రీహరిరాజు పర్యవేక్షణలో ట్రైనీ డిఎస్పి పెద్దాపురం, ప్రత్తిపాడు, జగ్గంపేట సిఐలు, ఎస్సైల ఆధ్వర్యంలో బుధవారం పెద్దాపురం పట్టణంలోని మసీదు వీధి, వక్కలంక వారి వీధిలో వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించినట్లు డిఎస్పి డి.శ్రీహరిరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ వక్కలంక వారి వీధిలో వ్యభిచారం చేసే వారిని ముగ్గురిని మధ్యవర్తుల సమక్షంలో అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసినట్లు డిఎస్పి శ్రీహరిరాజు తెలిపారు. అలాగే ఇప్పటివరకు వ్యభిచారం చేసి, వ్యభిచార గృహాల నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ వ్యభిచార గృహాలు నిర్వహించినా, వ్యభిచారమే వృత్తిగా కలిగినవారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, డిఎస్పి శ్రీహరిరాజు తెలిపారు.

# ప్రకృతి సేద్య ఆహార ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు





**– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ప్రకృతి సేద్య ఆహార ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని వక్కలంక గ్రామంలో జీవామృతం ఆవు మూత్రం, పేడతో తయారుచేసే ఘనజీవామృతాల తయారీ కేంద్రాన్ని ఏపీ సీఎన్ఎఫ్ ప్లాట్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగుమందుల వాడకానికి ప్రత్యామ్నా యంగా జీవామృతం వేప కషాయాలను తయారు చేసిన వాటిని వాడడం ద్వారా ఆరోగ్యంతమైన ఉత్పత్తులను పొందవచ్చునన్నారు. ప్రకృతి ప్రకృతి వ్యవసాయం పురుగుమందులు మరియు రసాయన ఎరువులు ఉపయోగించకుండా నేల తన శక్తిని గరిష్టంగా వినియోగిం చేలా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన నాణ్యమైన పంటలను సమృద్ధిగా ఉత్పత్తి చేయడానికి ఒక ప్రకృతి సేద్య వ్యవసాయ పద్ధతి అన్నారు. స్థానికంగా జీవామృత కషాయాలను పెద్ద మొత్తంలో తయారు చేసి రైతులకు 2,5,10 లీటర్ల విక్రయిస్తున్న ఘనజీవా మృత కషాయ కేంద్రంలో ఉత్పత్తులు తయారీ విధానాలను ఆయన పరిశీలించారు. ఎనీ టైం కూరగాయలు ఆకుకూరలు పండించే విధానాలను పోస్ట్ మాన్సూన్ డైరెక్ట్ షోయింగ్ మిశ్రమ పంటల సాగు ద్వారా 40 రోజులలో పచ్చిరొట్ట ఏపుగా పెరిగి నేలలో దున్నిన యెడల మంచి ఎరువుగా తయారీ అయ్యి ప్రకృతి సేద్యపు సాగు చేసినట్లయితే ఆరోగ్యకరమైన సేంద్రియ ఉత్ప త్తులను ఆర్జించవచ్చునని ఆయన సూచించారు. ఆ దిశగా కూడా అభ్యుదయ రైతులు ముందుకు రావాలని ఆయ న కోరారు తద్వారా ఒకవై పు భూసారం మెరుగుపడు తుందని మరోవైపు ప్రజలకు ఆరోగ్య కరమైన సేంద్రియ ఉత్పత్తులు లభిస్తాయన్నా రు జిల్లా వ్యవసాయ అధి కారి బోసు బాబు ప్రసంగి స్తూ ప్రకృతి వ్యవసాయానికి ఉపయోగపడే సేంద్రియ ఎరువులు, ద్రావణాలు, కషాయాలను ఏ రైతుకు ఆ రైతు స్వయంగా తయారు చేసుకోవటం చాలా కష్టసాధ్యమైన పని అని. నిన్నటి వరకు రసాయనిక వ్యవ సాయంలో వాడే ఎరువులు, పురుగుమందులు వంటి ఉత్పాదకాలన్నీటినీ కొని వినియోగించడానికి అల వాటు పడిన రైతులు ఇప్పుడు అన్నీ ఎవరికి వారు తయారు చేసుకోవటం కష్టమేనన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి జీవామృత కేంద్రాలు స్థాపించబడడం శుభ పరిణామమన్నారు. అందుకే ప్రకృతి సేద్యంలో వాడే ఘనజీ వామృతం, జీవామృతం వంటి అన్ని రకాల ఉత్పాద కాలను తయారు చేసి జీవామృత కేంద్రాలు విరివిగా స్థాపిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు చినబాబు, వ్యవసాయ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై అపోహాలొద్దు..

**– బిల్లుకు అదనంగా ఎటువంటి ఛార్జీలు ఉండవు...**
**– వినియోగం, బిల్లు నియంత్రణ వినియోగదారుల చేతుల్లోనే..**
**– ఏపీఈపీడీసీఎల్ సూపరింటెంటు రాజేశ్వరి**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుపై ఎటువంటి అపోహలు అవసరం లేదని, వీటి వల్ల వినియోగదారులపై ఎలాంటి అదనపు ఛార్జీల భారం ఉండదని ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి రాజేశ్వరి స్పష్టం చేశారు. ఈ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ వినియోగదారుల సేవలలో పారదర్శకతను మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రారంభించిందని అందుకు అనుగుణంగా ప్రస్తుత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లతో మార్చాలనే ప్రతిపాదనకు 2021 ఫిబ్రవరి లో ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఏపీఈఆర్సీ రెగ్యులేషన్ 2021 ప్రకారం ప్రభుత్వ, వాణిజ్య కేటగిరీల వినియోగదారులకు వీటిని బిగిస్తున్నామని చెప్పారు. వీటితోపాటు ఎక్కువ విద్యుత్ వినియోగం కలిగిన హై వేల్య గృహ వినియోగదారులకు కూడా అమర్చుతున్నామని తెలిపారు. స్మార్ట్ మీటర్లను అమర్చే ముందు వాటి ప్రత్యేకతలు, ప్రయోజనాలపై విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.

ఎలాంటి అదనపు ఛార్జీల ఉండవు

స్మార్ట్ మీటర్ ఏర్పాటు సమయంలో వినియోగదారులు వాటి ఖరీదుకానీ, ఛార్జీలు కానీ, మామూళ్లు కానీ చెల్లించవలసిన అవసరం లేదని ఎస్ఈ తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ బిల్లుతో పాటు నెలవారీగా ఎటువంటి ఇన్స్టాల్ మెంట్లు వసూలు చేయమని స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల వినియోగదారులపై విపరీత భారాలు పడతాయనే ఆందోళన అవసరం లేదన్నారు. స్మార్ట్ మీటర్లు పాత మీటర్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగాన్ని నమోదు చేయవని, వీటి కారణంగా బిల్లులు పెరిగే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు.

మరింత పారదర్శకత పెరుగుతుంది

పాత మీటర్లతో పోలిస్తే స్మార్ట్ మీటర్ల ద్వారా మరింత పారదర్శకత పెరుగుతుందని ఎస్ఈ పేర్కొన్నారు. వినియోగదారులకు ప్రస్తుత విద్యుత్ వినియోగాన్ని పర్యవేక్షించడానికి, వినియోగాన్ని సరిపోల్చుకోవడానికి స్మార్ట్ మీటర్లు సహకరిస్తాయన్నారు. స్మార్ట్ మీటర్ కన్స్యూమర్ యాప్ ద్వారా 24×7 కనెక్ట్ అయి ఉంటాయని, ఫలితంగా వినియోగదారులు తమ వినియోగాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని చెప్పారు. పైగా అధిక వినియోగాన్ని నియంత్రించుకొంటూ విద్యుత్ బిల్లులను తగ్గించుకొనేందుకు సహకరిస్తాయని అన్నారు. పవర్ ట్రిప్ అయిన సమయంలో త్వరితగతిన గుర్తించి తద్వారా విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించేందుకు వీలు కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో వినియోగదారులకు సహాయపడటానికి సంబంధించిన వివిధ రకాల స్మార్ట్ వినియోగ అలెర్టను ఎప్పటికప్పుడు అందిస్తామన్నారు

.టారీఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లుల ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఏపీఈఆర్సీ వారు నిర్ణయించిన టారీఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులు వసూలు చేస్తామని పేర్కొన్నారు. బిల్లు వివరాలను నేరుగా వినియోగదారుని మొబైల్ కు చేరవేస్తామని చెప్పారు. ఈ-బిల్‌లో వినియోగదారులు వినియోగించిన యూనిట్లు, వాటికి చెల్లించవలసిన ఛార్జీలు మొదలైన వివరాలు సవివరంగా తెలియ చేస్తామన్నారు. విద్యుత్ వినియోగం, ఖర్చుపై పూర్తి నియంత్రణ వినియోగదారుల చేతుల్లో ఉండటం వలన విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో స్మార్ట్ మీటర్లు వినియోగదారులకు సహాయకరిస్తాయన్నారు.టోల్ ఫ్రీ నెంబర్ 1913స్మార్ట్ మీటర్ ఏర్పాటుకు సంబంధించిన సందేహాల నివృత్తికవినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కసంప్రదిం చవచ్చని ఎస్ఈ బి.రాజేశ్వరి తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



పిఠాపురం, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ చేతుల మీదుగా పిఠాపురం పట్టణం మరియు పిఠాపురం మండలం వెల్దుర్తి, పి.దొంతమూరు గ్రామాల్లో లబ్ధిదారులకు రూ. 2 లక్షల 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

ఈ సందర్భంగా వెల్దుర్తి, దొంతమూరు గ్రామంలో రైతులందరూ సింహాద్రిరాజు కాలంలో నీరు రావట్లేదని, జగ్గంపేట ఏరియాలో ఉన్న కాలువలు తవ్వకపోవడం వల్ల మాకు నీరు రావట్లేదని విన్నవించారని, రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, రెండు గ్రామాలకి నీరు వచ్చే విధంగా చేస్తామని చెప్పి కలెక్టర్ వారు తెలియజేయడం జరిగిందన్నారు. జగ్గంపేట కిర్లంపూడి ఏరియాలో ఉన్న కాలువలు తవ్వే విధంగా చర్యలు చేపట్టి దొంతమూరు, వెల్దుర్తి రైతన్నలను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్పంచ్ దత్తులు, పార్టీ ప్రెసిడెంట్ గంగాధర్, దొంతమూరు వీరబాబు, సత్తిబాబు మరియు ఇతర నాయకులు రైతులు పాల్గొన్నారు.

# శాకాంబరి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారు



**పిఠాపురం,మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పిఠాపురం పట్టణంలో కొలువైయున్న శ్రీ శృంగేరి శంకరమఠం ఆధ్వర్యంలో నిర్వహింప బడుతున్న శ్రీమహాలక్ష్మి అమ్మవారు శాకంబరీ దేవిగాభక్తులకు దర్శనమి చ్చారు. ఆషాడ మాసం ముగింపులో భాగంగా పిఠాపురం మహాలక్ష్మి అమ్మ వారిని ఆలయ నిర్వాహకులు ఇంద్రగంటి వెంకట గోపాలకృష్ణ ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారిని విశేషంగా... వివిధ రకాల కాయగూరలతో పండ్ల రకాలతో శాకంబరీ దేవిగా అలంకరణ చేశారు. ఉదయం అమ్మవారికి విశేషంగా అభిషేకము, అర్చన నిర్వహించిన అనంతరం భక్తులకు శాకంబరీ దేవి దర్శనం ఇచ్చే విధంగా పలు రకాల కాయగూరలు, పండ్లతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అమ్మవారి అలంకరణ చూసేందుకు ఆలయ పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాదం వితరణ చేశారు.

# మొక్కలను పరిశీలించిన మున్సిపల్ అధికారులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో ప్రజాప్రతినిధులు, పురపాలక సంఘ ఉన్నతాధికారుల సూచనల మేరకు పట్టణంలో సెంట్రల్ మీడియం పాయింట్‌లో మొక్కలను వేయించే నిమిత్తం మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, ఏఇ పి.వి.సుధాకర్‌లు తూర్పుగోదావరి జిల్లా, కడియపులంకలో ఉన్న మొక్కలను బుధవారం పరిశీలించుట జరిగింది. దీనిలో భాగంగా పురపాలక సంఘంలో సుమారు వెయ్యి మొక్కలు వేయడం జరుగుతుందని, మున్సిపల్ అధికారులు తెలిపారు. వీరి వెంట మున్సిపల్ కాంట్రాక్టర్ శ్రీకాంత్ ఉన్నారు.